# తరువృలు

ఎద నిండా మమతను నింపుకో
ఎదుటివారిలో ప్రేమ పుష్పించుతుంది
ప్రకృతిని ప్రేమించడం నేర్చుకో
నీ గమ్యానికి బాట ఏర్పరుస్తుంది...!

మొక్కను నాటి పెంచి చూడు
కొంగ్రొత్త చిగుళ్ళతో మురిపిస్తుంది
నిబద్ధత నీలో పేర్చుకో
కీర్తిప్రతిష్టల ఆహ్వాన తివాచీ  ముంగిట పరుస్తుంది...!

హరితంలోని గొప్పదనం తెలుసుకో
హృదయాన్ని అలరిస్తుంది...
ఈర్ష్యా ద్వేషాలను దూరంగా విసిరివేయి...
నిత్యం సంతోషపు పువ్వులను
పూయిస్తుంది...!

పచ్చని పత్రాల దారిలో నడచిచూడు
ప్రేమపవనం నిన్ను ఆహ్లాదపరుస్తుంది. ..
క్రమశిక్షణ పాటించు
జీవితమే మధురగానంగా
మలచబడుతుంది...!

చెట్లను నరకాలని చూడకు
పాపం నీకు చుట్టుకుంటుంది
పరుల కోసమే జీవించే తరువులను చూసి నేర్చుకో
నీలోని స్వార్థం పటాపంచలైపోతుంది ...



**డాక్టర్ రాధా కుసుమ**

rawpixel